బీఆర్ఎస్‌కు జైకొడుతున్న జనం

- బొంబాయికాలనీలో ఘనస్వాగతం పలికిన ప్రజలు
- బీఆర్ఎస్‌లో చేరిన యువత
- అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం : బొంబాయికాలనీలో యువతకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, పక్కన కార్పొరేటర్లు సింధూఆదర్శ్‌రెడ్డి, పుష్పానగేశ్

రామచంద్రాపురం, నవంబర్ 5: పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. వివిధ కులసంఘాలు, కాలనీల అసోసియేషన్లు బీఆర్ఎస్‌కు ఏకగ్రీవ మద్దతు తెలుపుతున్నాయి. యువత బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. భారతీనగర్ డివిజన్‌లోని బొంబాయికాలనీలో నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. బొంబాయికాలనీలో వివిధ పార్టీలకు చెందిన టిల్లు, కార్తీక్, శ్రీకాంత్, ప్రమీల బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో కీలకపాత్ర పోషించిన యువత నేడు బంగారు తెలంగాణ రూపకల్పనలో ప్రధాన భూమిక పోషించాలన్నారు. బొంబాయికాలనీలో ఇంత పెద్ద ఎత్తున స్వాగతం పలికినందకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులకు ఆయన ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధూఆదర్శ్‌రెడ్డి, పుష్పానగేశ్, సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్, సర్కిల్ యూత్ అధ్యక్షుడు నర్సింహ, ఆర్సీపురం, భారతీనగర్ డివిజన్ల అధ్యక్షుడు గోవింద్, బూన్, గ్రంథాల డైరెక్టర్ కుమార్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు ప్రమోద్‌గౌడ్, ఐలేశ్, నాయకులు అజీముద్దీన్, కుత్బుద్దీన్, సునీల్‌గౌడ్, గిరి, అంజయ్య, సొహైల్, జైపాల్ పాల్గొన్నారు.

ఇంద్రేశంలో ఇంటింటి ప్రచారం

పటాన్‌చెరు, నవంబర్ 5 : ఇంద్రేశం గ్రామంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి ప్రజల్లోంచి విశేష స్పందన వచ్చింది. మండలంలోని ఇంద్రేశం గ్రామంలో సాయిబాబ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహులు, ఉప సర్పంచ్ శివకుమార్‌గౌడ్, అంతిరెడ్డి, రాఘవేంద్రరెడ్డి, జనార్దన్‌రెడ్డి, బండి శంకర్, కుమార్‌గౌడ్, శివశంకర్‌గౌడ్, నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు దుర్గారెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

దోమడుగు, మంబాపూర్‌లో బీఆర్ఎస్ ప్రచారం

గుమ్మడిదల, నవంబర్ 5 : మండలంలోని రెండు గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారాన్ని భారీ ర్యాలీతో నిర్వహించారు. ఆదివారం మండలంలోని దోమడుగు, మంబాపూర్ గ్రామాల్లో మండల నాయకులు, కార్యకర్తలు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కుమార్‌గౌడ్ ఎంపీపీ సద్దిప్రవీణా విజయభాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, విజయబాస్కర్‌రెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు రాజశేఖర్, కంజర్ల శ్రీనివాస్, నాయకులు భాస్కర్‌రెడ్డి, మహ్మద్‌హుస్సేన్, మంగయ్య, వెంకటేశ్, నక్కవెంకటేశ్ పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేయాలి

అమీన్‌పూర్, నవంబర్ 5: బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి సతీమణి తుమ్మల సునీతారెడ్డి బృందావన్ కాలనీలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గూడెం మహిపాల్‌రెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

అమీన్‌పూర్ మండలంలోని కిష్టారెడ్డిపేట, సుల్తాన్‌పూర్, పటేల్‌గూడ గ్రామాల్లో జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ దేవానంద్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గూడెం మహిపాల్ రెడ్డికి ఓటు వేసి మరోమారు ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

క్షత్రియ సంఘం ఏకగ్రీవ మద్దతు

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు క్షత్రియ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి సంఘం ప్రతినిధులు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నర్సింహగౌడ్, ఆర్సీ పురం కార్పొరేటర్ పుష్పనగేశ్‌యాదవ్, సింధూ ఆదర్శ్‌రెడ్డి, కౌన్సిలర్లు సాధులు మల్లేశ్, బోయిని బాలమణి బాలరాజు, కొల్లూరు చంద్రకళ గోపాల్, రాజేశ్వరి, కో ఆప్షన్ సభ్యుడు యూనుస్, సీనియర్ నాయకులు శేఖర్, సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : ఇంద్రేశంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్ : కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న తుమ్మల సునీతారెడ్డి

గుమ్మడిదల : మంబాపూర్‌లో ఓటేయాలని ఓటర్లను కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు

బొల్లారం : ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ చేరిన బొల్లారం వాసులు

ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు

బొల్లారం, నవంబర్ 5: అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌లోకి పెద్ద ఎత్తున చేరికలు కొనసాగుతున్నాయి. బొల్లారం మున్సిపల్ పరిధికి చెందిన పలువురు మాజీ జడ్పీటీసీ కోలన్ బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువ కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు జైపాల్‌రెడ్డి, పరశురాం, గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి

అమీన్‌పూర్, నవంబర్ 5: మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి, బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ కృష్ణ, మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

పటాన్‌చెరు, నవంబర్ 5: మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని మైనార్టీ షాదీఖానాలో ముస్లింలు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ముస్లిం సోదరులకు అన్ని రకాలుగా అండగా ఉంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీల అభివృద్ధికి సర్కార్ భారీగా నిధులు కేటాయిస్తున్నదన్నారు. గురుకుల పాఠశాలతో మైనార్టీ విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందుతున్నారన్నారు. షాదీ ముబారక్‌తో ఆడబిడ్డల పెండ్లిలకు ఆర్థికసాయం అందజేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఈద్గాలు, దర్గాలు, మసీదులు, ఆషుర్‌ఖానాలు నిర్మించేందుకు అండగా నిలిచామని గుర్తు చేశారు. మైనార్టీ సోదరులు బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. అన్ని వేళల్లో అండగా ఉంటానని ఎమ్మెల్యే హామినిచ్చారు. మైనార్టీ నాయకులు లియాకత్ అలీ, ఇక్బాల్‌లు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి ఎమ్మెల్యే అండగా ఉంటున్నారని కొనియడారు. మైనార్టీలు ఎమ్మెల్యేకు మద్దతు తెలుపుతామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, మైనార్టీ మతపెద్దలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

గండెమ్మ ఆలయంలో పూజలు

రామచంద్రాపురం,నవంబర్5: ఆర్సీపురం డివిజన్‌లోని కానుకుంటలో జాతీయ రహదారిపైన ఉన్న గండెమ్మ ఆలయాన్ని వెనుకాలనే నూతనంగా నిర్మించిన అమ్మవారి ఆలయంలోకి మార్చారు. ఆదివారం నూతన ఆలయంలో అమ్మవారి విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ పుష్పానగేశ్ ముఖ్యఅతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో వీరేశంగౌడ్, రాకేశ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని మళ్లీ గెలిపించాలి

మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నర్సింహ గౌడ్

అమీన్‌పూర్, నవంబర్ 5 : పటాన్‌చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నర్సింహగౌడ్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు శ్రీకృష్ణ దేవరాయనగర్ కాలనీ, ఫేజ్ 2 కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గూడెం మహిపాల్‌రెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. గత 10 సంవత్సరాల్లో అమీన్‌పూర్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆర్సీపురంలో అగ్నికుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం

రామచంద్రాపురం, నవంబర్ 5: బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో దీవించాలని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యేగూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. ఆదివారం ఆర్సీపురం డివిజన్‌లోని లక్ష్మీగార్డెన్స్‌లో అగ్నికుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనాని ఆ సంఘం ఏర్పాటు చేసింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ వి.భూపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియ సంఘం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి బీఆర్ఎస్‌కి ఏకగ్రీవ మద్దతు తెలుపడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. సీఎం కేసీఆర్ కులమతాలకు అతీతంగా అన్నివర్గాలకు సమన్యాయం చేస్తున్నారని తెలిపారు. ప్రజలు బాగా ఆలోచన చేసి అభివృద్ధికి ఓటు వేయాలని సూచించారు. అనంతరం అగ్నికుల క్షత్రియ సంఘం సభ్యులు ఎమ్మెల్యేను, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధూఆదర్శ్‌రెడ్డి, పుష్పానగేశ్, సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సంగం రాష్ట్ర అధ్యక్షుడు టీవీరావు, బి.ప్రసాద్, రామకృష్ణ, కాంతారావు, వెంకట్‌రెడ్డి, కోదండకృష్ణ, మోహన్‌రెడ్డి, కుమార్‌గౌడ్, ఐలేశ్, విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, పక్కన ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి